మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# రైతుల ఖాతాల్లోకి భరోసా

- అర్ధరాత్రి నుంచి జమ..
- మార్చి 31వరకు పథకాలు అమలు
- కొడంగల్‌కు నాలుగేండ్లలో 20వేల ఇండ్లు ఇస్తాం..
- సీఎం అయ్యాక ఎక్కువ సమయం ఇవ్వలేకపోతున్నా..
- కోస్గి సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- అట్టహాసంగా నాలుగు పథకాలకు శ్రీకారం



చంద్రవంచ గ్రామంలోని 33 వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం చెక్కు అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



సభలో ప్రసంగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**మహబూబ్‌నగర్‌బ్యూరో, నారాయణపేట టౌన్, మద్దూరు, జనవరి 26, ప్రభాతవార్త:** గతంలో రైతుభరోసా సాయం రూ.5000 ఉంటే ఈ సారి ఎకరానికి యేడాదికి 12 వేల రూపాయలకు పెంచామని, ఏటా 20 వేల కోట్లను రైతు భరోసాను 70 లక్షల మంది రైతులకు చంద్రవంచ నుంచి ప్రారంభించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా బ్యాంకులకు సెలవు ఉందని, అర్ధరాత్రి దాటిన తర్వాత నుంచి అర్హులైన ప్రతి రైతుకు ఎకరాకు 6 వేల చొప్పున వారి ఖాతాలో జమ అవుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ పథకాలను తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలం చంద్రవంచా గ్రామంలో ఆదివారం ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు సీఎం కార్యక్రమాన్ని సీఎస్ శాంతకుమారి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.

13 నెలల్లో ఒక్క రోజైనా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదనీ, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ రాకపోతే ఏమనాలి ఆయనకు బాధ్యత లేదా..? బాధ్యత లేకపోతే ఆయనకు పదవి ఎందుకు ..? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పదేళ్లు అయినా పాలమూరు రంగారెడ్డి పూర్తి కాలేదు..కొడంగల్,నారాయణపేట ఎత్తిపోతల పథకం మొదలు కాలేదని, కృష్ణా జలాలను కొడంగల్ తీసుకురావడానికి ప్రయత్నిస్తుంటే కాళ్లలో కట్టె పెడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. గత పాలకులు ఫామ్ హౌస్‌లు, వాళ్ల సంపాదన తప్ప ప్రజల గురించి పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అయితే వాళ్ల మనుగడ ఉండదని అడ్డు పడుతున్నారన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ తో పాటు 50లక్షల పేదల ఇళ్లకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం అని చెప్పారు. కాళేశ్వరం కూలిపోయినా ఒక కోటి యాభై ఆరు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి, సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ఇచ్చామని సీఎం స్పష్టం చేశారు. గతంలో తమ ప్రభుత్వం ఆడపడుచులకు దీపంపథకం కింద గ్యాస్‌సిలిండర్‌ను 400కు ఇస్తే ఎన్డీఏ, కేసీఆర్‌ప్రభుత్వం 1200 చేసిందని విమర్శించారు. మళ్ళీ ఇప్పుడు ప్రజాపాలనలో తెలంగాణలో 50లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే మహిళలకు గ్యాస్ సిలిం డర్ ఇస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం అమలు చేసిన ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా 13నెలలుగా 120కోట్ల ఆడబిడ్డలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అనగానే వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకు వస్తారని, 2004 నుంచి 2014 వరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, అప్పట్లో ఒక్క కొడంగల్ లో 34 వేల ఇళ్లు పేదలకు ఇప్పించగలిగాం అన్నారు. కొడంగల్‌కు పెద్ద ఎత్తున ఇళ్ల కేటాయింపు పైన కేసీఆర్‌కు కడుపు మండి సీబీసీఐడీ విచారణ వేశారని సీఎం ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ఎవరికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. మార్చి 31వరకు కొడంగల్ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నామని వెల్లడించారు. కొడంగల్‌లో ప్రతి పేదవాడిని ఇంటి వాడిని చేసే బాధ్యత మీ సోదరుడిగా తీసుకుంటానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వచ్చే నాలుగేళ్లలో 15నుంచి 20 వేల ఇళ్లు కొడంగల్‌లో ఇస్తామని ప్రకటించారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక కొడంగల్‌కు ఎక్కువ సమయం ఇవ్వలేకపోతున్నాని కానీ 4 కోట్ల రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం శ్రమిస్తూనే కొడంగల్ అభివృద్ధికి పాటు పడుతున్నానని చెప్పారు. నేడు నాలుగు కొత్త పథకాలు రాష్ట్రవ్యాప్తంగా కొడంగల్ నియోజకవర్గం నుంచే మొదటగా ప్రారంభం అయ్యాయంటే ఎంతో గౌరవం అన్నారు. భూమికి , విత్తు కు ఎంత అనుబంధమో కాంగ్రెస్ కు రైతులకు అంత అనుబంధం ఉందని ముఖ్యమంత్రివ్యాఖ్యానించారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు విద్యుత్ బకాయిలను రద్దు చేశారని, యూపీఏ హయాంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ దేశ వ్యాప్తంగా 72 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. ఆనాటి తమ ప్రభుత్వం వ్యవసాయం అంటే దండుగ కాదు పండుగ అని నిరూపించారన్నారు. నాటి తమ పాలనను వారసత్వంగా తీసుకొని నేడు ప్రజా ప్రభుత్వంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపించామన్నారు. ఆగస్టు 15 న 22.50 లక్షల రైతులకు 21వేల కోట్ల రుణవిముక్తి చేశామన్నారు. కార్యక్రమంలో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన లక్ష్యం నెరవేరాలి



లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం, కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో(హన్వాడ),జనవరి 26:** ముఖ్యమంత్రి ఏఉద్దేశంతో ప్రజాపాలన అందిస్తున్నారో, అర్హులందరికీ సంక్షేమఫలాలు అందాలని,ప్రజాపాలన లక్ష్యం నెరవేరాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా ఆదివారం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మఇండ్లు,పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు ఎంపికపత్రాలను అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ఒక పేదవాడు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో పలుమార్లు లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.కలెక్టర్ విజయేందిరబోయి మాట్లాడుతూ, గణతంత్రదినోత్సవ వేడుకల రోజున సంక్షేమ పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని రెవెన్యూ ప్రతి మండలంలో మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి కొత్తగా ప్రవేశ పెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ప్రజాపాలన గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేశామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా లబ్ధిదారుల జాబితాలో అనర్హులకు చోటు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. నేటి నుండి రూ. 6 వేలు చొప్పున నగదు జమ కానుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ ప్రభుత్వం 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. అనంతరంఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంబాద్ స్పెషల్ ఆఫీసర్ డి.అర్.డి. ఓ నర్సింహులు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఆర్డీవో, తహసీల్దార్, ఎంపిడిఓ, మండల,గ్రామ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్,అధనపు కలెక్టర్,ఎస్‌పి

**గద్వాల జనవరి 26 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ, స్వతంత్ర సమరయోధులు, అమరవీరులు, రాజ్యాంగ నిర్మాతల కృషిని స్మరించి వారికి జోహార్లు అర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన పథకం (అభయ హస్తం) ద్వారా పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు.ఈ పథకం ద్వారా పేదరిక రేఖకు దిగువన ఉన్న వారు అన్ని పథకాల ప్రయోజనాలను పొందుతున్నారని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆడపడుచులు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడింది. జోగుళాంబ గద్వాల జిల్లాలో 1కోటి 71లక్షల 19వేల 995 మంది మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని, 54కోట్ల 79లక్షల 98వేల రూపాయలు లబ్ధి పొందారని తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు వైద్య పరిమితి ..5 లక్షల నుంచి ..10 లక్షలుగా పెంచడం జరిగిందన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో ఈ పథకం ద్వారా 6,964 మందికి వైద్య సేవలు అందించడంతో పాటు, 17కోట్ల 12 లక్షల రూపాయలు వ్యయము చేయడము జరిగిందని అన్నారు. రైతు పంట ఋణమాఫీ" పథకాన్ని 18.07.2024న ప్రారంభించి, జోగుళాంబ గద్వాల జిల్లాలో 58,113 మంది రైతుల కోసం 513 కోట్లు ఋణమాఫీ చేసిందని తెలిపారు. ఈ క్రమంలో 26 జనవరి 2025 నుంచి రైతు భరోసా" పథకాన్ని అమలు చేయనుంది. ఈ పథకం కింద పంట పెట్టుబడి సహాయం సంవత్సరానికి ఎకరాకు 12,000 పెంచడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 10,393 మంది భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకానికి ఎంపిక చేయబడిందన్నారు. 2024-25 వానాకాలం సీజన్‌లో 71 కొనుగోలు కేంద్రాల ద్వారా 8,822 మంది రైతుల నుంచి 65,177 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి, 7,913 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 138కోట్ల 92లక్షల 40వేల రూపాయలను వారి జమ చేశామని, క్వింటాల్‌కు 500 అదనపు బోనస్ కింద 6కోట్ల 11లక్షల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం 13,069 కుటుంబాలను సర్వే చేయగా, పేదవర్గాల సొంతింటి కల నెరవేర్చేందుకు"ఇందిరమ్మ ఇండ్లు" కార్యక్రమం ప్రారంభించాం. భద్రాద్రిలో శ్రీరాముని సన్నిధిలో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 1,44,749 ఇళ్ల కోసం సర్వే పూర్తయిందని అన్నారు. అల్పాదాయ వర్గాల కోసం 2024 మార్చిలో ప్రారంభించిన గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ ఉచితంగా అందిస్తూ, జోగుళాంబ గద్వాల జిల్లాలో 6,17,059 కుటుంబాలకు 15కోట్ల 96 లక్షల 81వేల రూపాయలు సబ్సిడీ అందజేసామన్నారు. మహాలక్ష్మి పథకం" కింద 500కే వంట గ్యాస్ అందించేందుకు 2024 ఫిబ్రవరి 27న ప్రారంభించి, జిల్లాలో 94,536 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం 5కోట్ల 69లక్షల 97వేల రూపాయలు సబ్సిడీ అందజేయడం జరిగింది. 2024 నవంబర్ 1 నుంచి మెస్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, కాస్మోటిక్ ఛార్జీలను అందిస్తోందని తెలిపారు. ప్రతి సోమవారం ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించి, ప్రజల అర్జీలకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద జిల్లాలో 460 పాఠశాలలకు మౌలిక వసతుల అభివృద్ధి కోసం 9కోట్ల 16లక్షల రూపాయల నిధులు కేటాయించిందని అన్నారు. 330 పాఠశాలలో పనులు చేపట్టగా, ఇప్పటివరకు 241 పాఠశాలలో 5కోట్ల 54లక్షల 20వేల రూపాయలతో పనులు పూర్తి అయినవి, మిగిలిన పాఠశాలల్లో పనులు ప్రగతిలో ఉన్నాయని అన్నారు. జిల్లాలో 450 పాఠశాలల పారిశుద్ధ్య నిర్వహణకై 96లక్షల 33వేల రూపాయలను మంజూరు చేయడము జరిగిందన్నారు. సమగ్ర భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం"ను అమలు చేసిందని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుని, దీర్ఘకాలిక భూ సమస్యలకు పరిష్కారం చూపుతోందని అన్నారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ఆహుతులను అలరింపజేశారు. ఎద నిండా దేశభక్తి భావాన్ని నింపుకొని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 25.45 కోట్ల రూపాయల బ్యాంకు రుణాల చెక్కును అందజేశారు. తదనంతరం డీఆర్‌డీఏ, వ్యవసాయం, ఆరోగ్యం, ఐసిడీఎస్, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్, విద్యా తదితర వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, ఆర్డీఓ శ్రీనివాసరావు, వీరభద్రప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రిపబ్లిక్ డే

- మహబూబ్‌నగర్ పరేడ్ గ్రౌండ్‌లో పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ విజయేంద్ర బోయి
- అలరించిన విద్యార్థుల నృత్యాలు
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన
- ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు



గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు,ఎస్‌పి



స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం



విద్యార్థుల నృత్య ప్రదర్శన

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 26, ప్రభాత వార్త:** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి,జి.మధు సూదన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అని ఎస్‌పీ జానకి, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, డి.అర్.ఓ కె.వి.వి రవికుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. అటవీ,వ్యవసాయ పశువైద్య, పాఠశాల విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, మత్స్య శాఖ, చేనేత జౌళి శాఖ,ట్రాఫిక్ పోలీస్, అగ్నిమాపక శాఖ,పట్టణ పేదరిక నిర్మూలన శాఖ, ఉద్యాన పట్టు పరిశ్రమల తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించారు. అంతకు ముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, 500 రూ.లకు సబ్సిడీ సిలిండర్, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వ్యవసాయం,గృహ నిర్మాణ శాఖ మోడల్ ఇందిరమ్మ ఇండ్లు ట్రాన్స్‌కో,అటవీ ఆర్టీసీ, వైద్యారోగ్య శాఖ ఆరోగ్యశ్రీ, రవాణా శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి, పురపాలకశాఖ 108, 102అంబులెన్స్ లు, పోలీస్ శాఖ,అగ్నిమాపక శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ 1098, సఖి కేంద్రం తదితర శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శకటానికి మొదటి బహుమతి, పోలీస్ శాఖ శకటానికి ద్వితీయ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ శకటం తృతీయ బహుమతులను దక్కించుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్‌తోపాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమొంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ మోహన్ రావు, కలెక్టరేట్ ఏఓ శంకర్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్...
- పోలీసుల గౌరవ వందనం...
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు,
- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, స్థానిక శాసనసభ్యులు కూచకుళ్ల డాక్టర్ రాజేష్ రెడ్డి



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి,జనవరి26 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉందని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం గత సంవత్సర కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేశారు. జిల్లాను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్ళి అభివృద్ధిలో ముందుంచేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947ఆగస్టు 15 న బ్రిటిష్ పాలన నుంచి విముక్తమై భారతదేశం స్వతంత్ర దేశంగా ఏర్పడింది. కాని భారతదేశ పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి భారత ప్రభుత్వానికి రాజ్యాంగం లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగింది. దేశ రాజ్యాంగాన్ని రూపొందించుటకు 1947 ఆగస్టు 28న రాజ్యాంగ నిర్మాణ కమిటీ ఏర్పాటు చేయటమైనది. ఈ కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాధ్యతలు చేపట్టారు. దాదాపు రెండు సంవత్సరాల పాటు 308 మంది సభ్యులు విపులంగా చర్చించి, సవరణలు చేసి భారత రాజ్యాంగాన్ని తయారు చేశారు. జనవరి 26, 1950 అమలు చేయడంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. నేటి ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 4 పథకాలకు శ్రీకారం చుట్టి నేటి నుంచి అమలుచేయనుందని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాను అభివృద్ధి పథములో ఉంచడానికిగాను,పనిచేస్తున్న ప్రభుత్వ యంత్రాంగానికి, దశ దిశ నిర్దేశిస్తున్న గౌరవ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులకు, గౌరవ జిల్లా మంత్రివర్యులకు, గౌరవ పార్లమెంట్ సభ్యులకు, గౌరవ వైస్ చైర్మన్, ప్లానింగ్ బోర్డ్, గౌరవ శాసన మండలి సభ్యులకు మరియు గౌరవ శాసన సభ్యులకు, అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారము అందిస్తున్న సమస్త ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మరియు ఎంతో శ్రమించి అన్ని కార్యక్రమాలను జయప్రదం చేస్తున్న జిల్లా ఎస్పీ మరియు జిల్లా అధికారులకు వారి సిబ్బందికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

- పారదర్శకమైన ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం
- జిల్లా కేంద్రంలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు
- వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ఎస్పీ గిరిధర్ రావు, ప్రజా ప్రతినిధులు



గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ

**వనపర్తి టౌన్ జనవరి 26 ప్రభాతవార్త :** జిల్లాలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుస్తూ, పారదర్శకమైన ప్రజాపాలనను అందించి, వారి ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లాలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడం జరుగుతుందని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై ఉపన్యసించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధురాలు సీతమ్మను శాలువాతో సత్కరించారు. వివిధ పాఠశాలల విద్యార్థుల దేశభక్తి నృత్యసంస్కృతిక కార్యక్రమాలు, అదేవిధంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. వేదికపై జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, స్థానిక శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని 2646 మహిళా సంఘాలకు, బ్యాంకు లింకేజీ రుణాల రూ. 246 కోట్ల చెక్కును కలెక్టర్ అందజేశారు. అనంతరం ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.

**మహాలక్ష్మి పథకం..** తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్మిలను చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం మహాలక్ష్మి పథకం" అని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా ఆర్‌టిసి పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలు, ట్రాన్స్ జెండర్లకు 9 డిశంబర్,2023 నుండి ఏదైనా ప్రభుత్వ గుర్తింపుకార్డు చూపి ఉచితంగా ప్రయాణం చేసే వీలు కల్పించడం జరిగిందన్నారు.వనపర్తిజిల్లాలో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటినుండి ఇప్పటి వరకు దాదాపు 1 కోటి 59 లక్షల మంది మహిళలు ప్రయాణించి 64 కోట్ల 79 లక్షల రూపాయల లబ్ధిపొందడం జరిగిందని, 500 రూపాయలకే వంటగ్యాస్ పథకం కింద వనపర్తి జిల్లాలో 82,933 మందికి లబ్ధి చేకూరుతోందన్నారు.

**రైతులకు రుణ మాఫీ..** రూ.2 లక్షల లోపు ఋణం తీసుకున్న రైతులకు ఏకకాలంలో పంట ఋణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 60,545 మంది రైతులకు 480 కోట్ల 91 లక్షలు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 268మంది రైతులకు,13కోట్ల40లక్షల రూపాయలు వారి నామిని ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా, రైతు భరోసా పథకం క్రింద ప్రతి రైతుకు సంవత్సరానికి ఒక ఎకరానికి 12వేల రూపాయల చొప్పున రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తుందని, వనపర్తి జిల్లాలోని 15 మండలాలలో వ్యవసాయ యోగ్యం లేని భూములను గుర్తించడానికి గత 10 రోజుల నుండి ప్రతి గ్రామంలో సర్వే నిర్వహించి 4345 ఎకరాల వ్యవసాయ యోగ్యం లేని భూములను గుర్తించడం ద్వారా ప్రభుత్వానికి సంవత్సరానికి 5 కోట్ల 21 లక్షల రూపాయలు ఆర్థికభారం తగ్గించడం జరిగిందన్నారు. ఈ జాబితాను గ్రామ సభలో పెట్టడం జరిగిందన్నారు. సన్నరకం వరికి మద్ధతు ధరతో పాటు క్వింటాలకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లాలో 21 వేల 690 మంది రైతులకు 27 కోట్ల 22 లక్షల రూపాయలు బోనస్ చెల్లించడం జరిగిందని తెలిపారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పలు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే**


జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వారి పరిపాలన కార్యాలయంలో నేడు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మక్తల్ నియోజకవర్గ పరిధిలోని తహసిల్దార్ కార్యాలయము మార్కెట్ యార్డ్‌లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. నెహ్రూ గంజ్‌లో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. అలాగే డా. బి. ఆర్‌అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నినాదాలు పలికారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. మార్కెట్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షులు రవికుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గణేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లిలో ప్రభుత్వ పథకాలు ప్రారంభం

**కోయిలకొండ, జనవరి26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అయ్యవారిపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ఆదివారం మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ప్రారంభించారు. నిరుపేద ప్రజలకోసం ప్రారంభించిన పథకాలు ప్రతిఒక్కరికి అందడం జరుగుతుందన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలందరికీ సమాన అవకాశాలు ప్రభుత్వం కల్పించడం జరుగుతుందన్నారు. మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ గౌడ్, ఎంపీడీవో, తహసిల్దార్ రాజా గణేశులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. విద్యాసాగర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరికివీడు సత్యపాల్, రెడ్డి, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, నాయకులు పిట్ల శేఖర్, వేముల జగన్ గౌడ్, రవి నాయక్, కొండారెడ్డి, ఎం. రామస్వామి, అయ్యవారిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌస్, బూరుగుపల్లి మధుసూదన్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెర్కూరులో నాలుగు నూతన పథకాలు ప్రారంభం


లబ్దిదారులకు ప్రొసాడింగ్ కాపీని అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 26 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డు పథకాలను మండలంలోని చెర్కూరు గ్రామంలో మొదటగా పైలట్ ప్రాజెక్టు కింద నూతన పథకాలను ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు మధ్యాహ్నం ఒంటి గంటకు మొదటగా ఎల్ఈడి స్క్రీన్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ప్రజలకు వినిపించరు మంజూరైన పథకాల గురించి అధికారులు మాట్లాడుతూ, 435మంది రైతులకు రైతుభరోసా, 56మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు 98మందికి, నూతన రేషన్ కార్డులు 110 మంది అర్హులు ఉన్నారన్నారు. గ్రామంలో ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే వారి అందరిని గుర్తించి సంక్షేమపథకాలు అందిస్తామన్నారు. లబ్ధిదారులకు మంజూరైన పథకాల పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఖాజానజీమ్ అలీ, తహసిల్దార్ కార్తీక్‌కుమార్, ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, మాజీసర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, సింగిల్ విండోడైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్క రాజశేఖర్, డిఈ దేవన్న, మండల వ్యవసాయఅధికారి శోభారాణి, ఏపీవో ఈశ్వర్ జి, డిటి శ్రీనివాస్, మాజీ సర్పంచులు రేవతి రామచంద్రయ్యతో పాటు పుల్లయ్య, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సైనికులకు సముచిత స్థానం

**రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాసింగ్**


పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 26 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సైనికుల సేవలను గుర్తించి సముచిత స్థానం కల్పించి, గౌరవిస్తుందని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా చారకొండ మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన బోరబండ తండాలో వీర జవాన్ మహిపాల్ నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర జవాన్ మహిపాల్ నాయక్ 2004 విధి నిర్వహణలో వీరమరణం పొందారని, ఆనాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు పాలకులు ప్రజాప్రతినిధులు మారారు కానీ సైనికుడి కుటుంబానికి న్యాయం చేయలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఇటీవల కుటుంబానికి 5 ఎకరాల భూమిని కల్పించి పాసుబుక్కులు కుటుంబానికి అందజేశామని తెలిపారు. ఇటీవల భారతదేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ చేత మహిపాల్ నాయక్ తల్లికి సన్మానం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురవయ్య గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు గజ్జ యాదయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి శంకర్ నాయక్, లస్కర్ నాయక్, వెంకటేష్ భరత్ శత్రు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు సరియైన పద్ధతి కాదు

**మద్దూర్, జనవరి 26 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రామకృష్ణను ఆదివారము రోజు తెలవారు జామున కోస్గి పోలీస్ లు అరెస్టు చేసి మద్దూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చంద్రవంచ గ్రామంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవం ఉండడం వలన ముందస్తుగా అరెస్టు చేశారు. వారికి సంఘీభావంగా మద్దూరు మండల టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మాట్లాడుతూ ఒక ముఖ్యమంత్రి ఆయన సొంత నియోజకవర్గానికి వస్తే టిఆర్ఎస్ నాయకులను అక్రమంగా ఎందుకు అరెస్టు చేయిస్తారు అది సరైన పద్ధతి కాదు గ్రామసభల పేరుతో చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. గ్రామ సభల పేరుతో కాగితాలకు మాత్రమే అంకితమైన ప్రజా పాలన కార్యక్రమమని ఈ సందర్భంగా ఆయన ఎద్దేవ చేశారు. అరెస్ట్ అయిన వారిలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రామకృష్ణ, సాయప్ప, వెంకటయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యుడు సలీం, కోస్గి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరారెడ్డి, మాజీ ఎంపీపీ సంగీత శివకుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జగదీశ్వర్, చింతల్ దీన్నే గోపాల్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత**


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పుష్పలత

**జడ్చర్ల, జనవరి 26, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా ఫిబ్రవరి 3న రక్తదాన శిబిరం స్థానిక ప్రేమ్ రంగా గార్డెన్‌లో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. జడ్చర్లలోని లక్ష్మారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రక్తదానంతో మరొకరికి ప్రాణా దానం చేయొచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తామంతా స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నట్లు ప్రకటించారు. తమతోపాటు వందలాదిగా యువత లక్ష్మారెడ్డి అభిమానులు ముందుకు వచ్చి రకదానం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలె డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ కొడుగల్ యాదయ్య, పీఏసీఎస్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్. మల్లేశ్, మాజీ మార్కెట్ చైర్మన్ మురళి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, పార్టీ నాయకులు మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు ఉమాశంకర్, రఘుగౌడ్, శశికిరణ్, నందకిశోర్‌గౌడ్, దేవా, సతీష్. మహేష్. లత, ముడా మాజీ డైరెక్టర్ ఇంతియాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, కొండల్, నర్సింహ యాదవ్, నర్సింహ, కరాటే శ్రీను పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్ల కు వీడ్కోలు కార్యక్రమం

**సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**

**మక్తల్‌టౌన్, జనవరి 26 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపల్ కౌన్సిలర్ల ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి కావడంతో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తన నివాసంలో వారిని పూల మాలవేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇన్ని రోజులుగా మక్తల్ పట్టణ ప్రజలకు మీరు అందించిన సేవలు ఎల్లవేళలా గుర్తుండేలా చేసినందుకుగాను కృతజ్ఞతా భావంతో వారందరికీ శాలువాలతో పూల హారాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, మక్తల్ టౌన్ బీ ఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు చిన్న హనుమంతు, జె. సాగర్, ఎలిగండ్ల బాలప్ప, జి. ఈశ్వర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

**మఖ్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి**


అమరచింత సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**అమరచింత జనవరి 26 ప్రభాతవార్త :** విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మఖ్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం అమరచింత పట్టణంలోని డిఎంఆర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ తో కలిసి ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, మఖ్తల్ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 3400 మంది విద్యార్థులకు సొంత ఖర్చులతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్నానని ఆయన అన్నారు. అలాగే పదవ తరగతి పరీక్షలు 45 రోజులలో ప్రారంభమవుతున్నాయని విద్యార్థులు పరీక్షలపై ఏకాగ్రత పాటించి చదువుపై దృష్టి పెట్టాలని ఆయన విద్యార్థులను కోరారు. ఇద్దరి అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మహబూబ్‌నగర్, జడ్చర్ల, మఖ్తల్ నియోజకవర్గాలలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. అమరచింత డిఎంఆర్ ప్రభుత్వ వైద్యశాలను ప్రైమరీ హెల్త్ సెంటర్‌గా ప్రభుత్వం ప్రకటించిందని అలాగే సిబ్బందిని కేటాయించిందని ఆయన తెలిపారు. మాట తప్పని ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలను ఆదివారం అమరచింత మండలం చింత రెడ్డి పల్లి లో పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ తో కలిసి సంక్షేమ పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ప్రకారం లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని వారన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి హామీని అమలు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వాన్ని దేనిని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్రీనివాసులు, మండల ఏఓ అరవిందు, ఎంఈఓ భాస్కర్ సింగ్, మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ, డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు అరుణ్ కుమార్, కేజీ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మహంకాళి, విష్ణు, తిరుమలేష్, వీరితోపాటు అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు హర్షించేలా పోలీస్ విధులు నిర్వహించాలి


జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్‌రావు

**గద్వాల, జనవరి 26 ప్రభాతవార్త :** 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందికి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏ స్ఫూర్తితో అయితే మహనీయులు రాజ్యాంగాన్ని నిర్మించారో, అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మనమందరం చట్ట పరిధిలో పోలీస్ విధులు నిర్వహించాలని అన్నారు. కుల, మత, లింగ, బేధాలు లేకుండా ప్రతి పౌరునికి సమాన హక్కులు, అవకాశాలు ఉండేలాగా సమాజాన్ని నిర్దేశించిన రోజన్నారు. ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలన్నారు. వారి త్యాగఫలం, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా మనం ఈరోజు స్వేచ్ఛ స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మన స్వేచ్ఛతో పాటు భవిష్యత్ తరాలకు సహజ వనరుల సమకూర్చడానికి మన వంతు పాత్ర పోషించాలని అన్నారు. ప్రతి ఒక్కరు తన పనినీ మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని, ప్రజలు, ప్రభుత్వం పోలీస్ శాఖ నుండి ఆశిస్తున్న అంచనాలను అందుకోవాలని, మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. పతకానికి ఎన్నికైన ఇద్దరు ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, ఏ. ఓ సతీష్ కుమార్, గద్వాల్ సిఐ టి. శ్రీను, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ సీఐ రాజు, ఆర్ ఐ వెంకటేష్, జిల్లా పోలీస్ కార్యాలయ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క పేదవాడికి లబ్ధి చేకూరేలా..

**- ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు అమలు : ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 26 ప్రభాతవార్త:** గత 10 సంవత్సరాల నిరీక్షణ, ప్రతి ఒక్క పేదవాడి కళ నేడు సహకారం కాబోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదవారి కలలు సహకారం అవుతున్నందుకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో నేడు పేదవారి ఇంటి కల, నూతన రేషన్ కార్డులు, రైతులతో పాటు, కౌలు రైతులకు లబ్బి చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందుకు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉండేదని ఎంతోమంది పేద ప్రజలు రేషన్ కార్డు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలు అందకపోవడంతో నాన్న ఇబ్బందులు పడ్డ విషయం వాస్తవం కాదా అని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పేదవారికి మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకొని పాలనను కొనసాగిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి లబ్ధి చేకూరుతుందని, అన్ని పథకాలు పారదర్శకంగా ఎన్నిక చేయబడుతుందని, ప్రతిపక్ష నాయకుల చెప్పుడు మాటలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, గ్రంథాలయం టాక్సీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, కాంగ్రెస్ నాయకులు దొడ్ల ఈశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


గణతంత్ర దినోత్సవ వేడుకలో
యత్మతాపూర్ పాఠశాల ఉపాధ్యాయ, విద్యార్థి బృందం


గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్‌కర్నూల్ (తాడూర్), జనవరి 26 ప్రభాతవార్త:** తాడూరు మండలంలోని యత్మతాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఉదయాన్నే విద్యార్థులతో గ్రామంలో దేశభక్తి గీతాలు పడుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డి, పర్వత్‌రెడ్డి, ఆర్థికసాయంతో బహుమతులు అందజేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయురాలు సమత, సెక్రటరీ శివనందు, గ్రామ పెద్దలు సత్యంరెడ్డి, నరేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, కుర్మయ్య, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

**కల్వకుర్తి, జనవరి26, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలనుఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇబ్రహీం, ఎంపీడీఓ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ అశిత్‌కుమార్, ఆర్డీఓ కార్యాలయంలో శ్రీనివాస్, డీఎస్పీ కార్యాలయంలో వెంకటేశ్వర్లు, సీఐ కార్యాలయంలో సీఐ నాగార్జున, సూర్యలత కాటన్ మిల్లు వద్ద యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, కౌన్సిలర్ సూర్యప్రకాష్‌రావు, పీఏసీఎస్ కార్యాలయం వద్ద పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్థన్‌రెడ్డి, పలు వార్డుల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ వైస్ చైర్మన్ షాహేద్, పలు కాలనీల్లో నిర్వహించిన గణతంత్ర్య దినోత్సవ వేడుకలకు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, యువజన సంఘాల ఆధ్వర్యంలో, పార్టీ కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, పాఠశాలల వద్ద హెచ్ఎంలు జాతీయ జెండా ఎగురవేసి సంబురాలు నిర్వహించారు. పీబీఎస్ వృద్ధాశ్రమం వద్ద పీబీఎస్ నిర్వాహకులు వెంకటయ్య ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవవేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

**వాసవీక్లబ్ ఆధ్వర్యంలో...** కల్వకుర్తి పట్టణంలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు క్లాస్మెంట్ క్లబ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగలను ఆయన కొనియాడారు. అదే విధంగా క్లబ్ యొక్క విశిష్టతను తెలియపరుస్తూ రాబోవు రోజుల్లో క్లబ్ సేవలను మరింత విస్తృత పర్చాలన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 108ఎ వైస్ గవర్నర్ కల్వ హరికృష్ణ, ఇరివెంటి రమేష్, కలిమిచెర్ల గోపాల్, కలిమిచెర్ల స్వాతి, నీల లింగం, దాచేపల్లి మనోహర్, గుగ్గిళ్ల శంకర్, జూలూరి సత్యనారాయణ, కూన సంతోష్, కూన సౌమ్య, బండారి రాఘవేందర్, బండారి శ్రీలేఖ, వాసవీక్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉన్నారు.

**జడ్చర్లలో రెపరెపలాడిన జాతీయజెండా**

**కార్యాలయాలు, విద్యాలయాల్లో వెల్లివిరిసిన దేశభక్తి**

**జడ్చర్ల, జనవరి 26, ప్రభతవార్త :** జడ్చర్లలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లు, విద్యాలయాలు, వివిధ సంఘాల కార్యాలయంల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. జడ్చర్ల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బ్రహ్మం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే జనంపల్లిఅనిరుధ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో డిప్యూటీతాసిల్దార్ రాజీవ్‌రెడ్డి, కాంగ్రెస్‌యువ నాయకులు తుడిఅనిల్‌కుమార్‌రెడ్డి, వంశీచంద్‌రెడ్డి పాల్గొన్నారు.

**బీజేపీ కార్యాలయంలో..** జడ్చర్ల మున్సిపల్ పరిధిలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద బిజెపి జడ్చర్ల పట్టణ అధ్యక్షులు ఎడ్ల. అమర్‌నాథ్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా జడ్చర్ల పట్టణ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, జాతీయవాదులు తదితరులు పాల్గొన్నారు.

**సంస్కార భారతి ఆధ్వర్యంలో..** జడ్చర్ల పట్టణంలో అనురాగిణి ఆశ్రమంలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సంస్కార భారతి ఆధ్వర్యంలో అంబేద్కర్, భారతమాతా చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ సతీష్, చిత్తనూరు ఈశ్వర్, విట్టలయ్యా, చిగుళ్లపల్లి లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, కనకప్ప, శివ, వెంకటయ్య, హనుమంతరావు ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నోముల కృష్ణయ్య, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, లావణ్య, వాసవి, శశికళ, గంధం జ్యోతి పాల్గొన్నారు.


కల్వకుర్తి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో


బీజేపీ కార్యాలయంలో జెండావిష్కరణ

**బిజెపి జిల్లా ఆధ్వర్యంలో..**

**మహబూబ్‌నగర్, జనవరి 26, ప్రభాతవార్త:** పాలమూరు జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయ ఆవరణలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి. పద్మజా రెడ్డి, వీర బ్రహ్మచారి, కృష్ణ వర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు వేణమ్మ, కార్యదర్శి నిరంజన్ అమ్మ, కార్యదర్శి కొండా బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు బురుజు రాజేందర్ రెడ్డి, కొండయ్య ఎడ్లకృష్ణయ్య నవీన్‌కుమార్ రెడ్డి జాజం సుబ్రహ్మణ్యం, శ్రీరాములు, యాదమ్మ, బాలేశ్వరమ్మ, వీరన్న పాల్గొన్నారు.


గణంతంత్ర వేడుకల్లో బీజేపీ నాయకులు

## అంగన్వాడి విద్యార్థుల కోసం వాటర్ ఫిల్టర్ అందజేసిన రాములు

**ఖిల్లాఘణపురం జనవరి 26 ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో అంగన్వాడి సెంటర్ విద్యార్థుల కోసం స్వచ్ఛమైన త్రాగునీరు అందజేయాలని గ్రామానికి చెందిన కదిరి రాములు తన సొంత ఖర్చు పదిహేను వేల రూపాయలతో ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ మిషన్ ను బహుకరించాడు. చిన్నారుల కోసం వాటర్ ఫిల్టర్ అందజేసిన రాములును గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వెంకటమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణ, గ్రామ పెద్దలు మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, లలితమ్మ, గోవర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న తహసీల్దార్ రాజా గణేష్

**కోయిలకొండ, జనవరి 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిలకొండలో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రాజా గణేష్ ఆదివారం గణతంత్ర దినోత్సవంనాడు జిల్లాకలెక్టర్ విజ యేంద్రబోయిచేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజా గణేష్ మాట్లాడుతూ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## జాతీయ జెండాపై ఇంత నిర్లక్ష్యమా

**నవాబుపేట, జనవరి 26 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండాపై ఇంత నిర్లక్ష్యమా. అనీ ప్రజలు పెదవి విరుచుకుంటున్నారు. మండల పరిధిలోని కొండాపూర్‌గ్రామం లోనీ వివేకానంద చౌరస్తాలో కొందరు నాయకులు, జాతీయ జెండాపై గౌరవం లేకుండా జెండాను అర్థాంతరంగా వదిలేసి వెళ్లి పోయారు. అదే సమయంలో అటుగా వెళుతున్న వారు గమనించి జెండాను సరైన పద్ధతిలో సవరించారు.

## తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకుపై ఎగరని మువ్వన్నెల జెండా

**బాలానగర్, జనవరి 26 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలో గణతంత్రం దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆవరణలో మువ్వన్నెల జెండా ఎగరలేదు. ప్రభుత్వ లాంఛనంగా నిర్వహించాల్సిన గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించకపోవడంతో ప్రభుత్వ అధికారులే ఇంత నిర్లక్ష్యంగా ఉంటారా అంటూ మండల కేంద్రం ప్రజలు చర్చించుకుంటున్నారు. వివరణ కొరకు బ్యాంక్ మేనేజర్ శ్రీవల్లిని చరవాణిలో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు


లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 26 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ మండలం పెద్దాపూర్ గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా 4 పథకాలు (ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డు) ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హజరై పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులు ఎవ్వరూ అధైర్య పడకూడదని, మన ప్రజా పాలనలో అర్హులైన లబ్ధి దారులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. అన్ని పథకాలు పారదర్శకంగానే ఎంపిక చేయబడుతుందన్నారు. ఎటువంటి సమస్య వచ్చిన తనదృష్టికి తీసుకురావాలని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, గ్రామనాయకులు, జిల్లాఅధికారులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే స్ఫూర్తితో ముందుకు..

**- డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**



గణతంత్ర వేడుకల్లో జీఎంఆర్, నాయకులు

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జనవరి 26, ప్రభాత వార్త:** రిపబ్లి క్ స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతామని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గణతంత్ర రోజున నాలుగు పథకాలను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనితమధుసూదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, ఎన్పీ వెంకటేశ్, వసంత, బెక్కరి మధుసూదన్ రెడ్డి, మోహన్ యాదవ్ నాయకులు రాములుయాదవ్ అజ్మత్ అలీ, అవేజ్ , బాలస్వామి, ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో మోసపోయింద్రు..

**పాలమూరు అభివృద్ధిలో ప్రజలకు నేనే గుర్తొస్తా:మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 26, ప్రభతవార్త:** కాంగ్రెస్ పార్టీ చేసిన అబద్ధపు హామీలను ప్రజలు నమ్మి మోసపోయింద్రని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. పదవి కాలం ముగిసినందున మహబూబ్‌నగర్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సన్మానించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మహబూబ్‌నగర్‌ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలనే ఆలోచనతోనే ఇక్కడికి వచ్చి పోటీ చేశానన్నారు. పుట్టిన గడ్డ కోసం పదేండ్లు కష్టపడి పనిచేసానని, పురపాలికల్లో పార్కులు, ఏకో పార్క్.., ట్యాంకుబండు, బైపాస్ రోడ్, జంక్షన్స్, కమ్యూనిటీ హాల్స్, మెడికల్ కాలేజీ, వెయ్యి పడకల ఆస్పత్రి, మన్యం కొండా, కల్వరి కొండా, దర్గాలు, మసీద్ ల అభివృద్ధి చుస్తే శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు గుర్తుకు వస్తాడని, అన్నింట్లో తానే కనిపిస్తానన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు పట్టించుకోరు..కండ్ల ముందు అభివృద్ధి కనిపిస్తుంటే అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయడం లేదని ఆరోపించారు. తమ హయాంలో ప్రభుత్వ పథకాలు ఇచ్చే టైంలో పార్టీలను చూడలేదని, అర్హులైతే అన్ని పార్టీల వాళ్లకు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీ ఫార్మ్‌తో గెలిచి పార్టీకి ద్రోహం చేసిన కౌన్సిలర్లను ప్రజలే చూసుకుంటారన్నారు. రానున్న రోజులు మనవే.. అందరికి సమాన అవకాశాలు కల్పిస్తాం.. అందరిని పార్టీ కాపాడుకుంటదని స్పష్టం చేశారు.

# బోరు మోటర్, మినీ వాటర్ ప్రారంభత్సవం

**కౌన్సిలర్ కారుపాకుల సువర్ణ వెంకట్ రాములు యాదవ్**

**పెబ్బేరు జనవరి 26 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపల్ పరిధిలో 4వ, వార్డు వినాయకనగర్‌లో బోరు మోటర్, మినీ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం వార్డు కౌన్సిలర్ కారుపాకుల సువర్ణ, వెంకట్ రాములు యాదవ్ ప్రారంభించడం జరిగింది. దీనివలన కాలనీ యందు ప్రజలకు నీటి సమస్య తీరనున్నది. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ నాగిరెడ్డి, కాలనీ మహిళలు పద్మావతి, సరళ, లక్ష్మికాంతరెడ్డి, వెంకట్ రెడ్డి, జనంపేట శ్రీరామ్ రెడ్డి ,గుర్రంగడ్డ రాజ్ రెడ్డి, శివ, దేవేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రామచంద్రయ్య, సంబుల వెంకటేష్, అయ్యస్వామి, సుగుర్ విజయ్, మధు, నరేందర్ రెడ్డి, నరేష్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడుగా వెంకటేష్ యాదవ్

**పాన్‌గల్ జనవరి 26 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న మండల కేంద్రానికి చెందిన ఎనుముల వెంకటేష్ యాదవ్ (ఎస్ జి టి) ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎమ్మెల్యే మేఘారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన వెంకటేష్ యాదవ్ ను ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు అధికారులు ప్రజా ప్రతినిధులు అభినందించారు.

# నర్సింగ్ కాలేజ్ ఉద్యోగులకు ప్రశంసా సేవపత్రాలు

**గద్వాల జనవరి 26 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలో గల ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ లో పనిచేస్తున్న ఐదుగురి ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సిబ్బంది ప్రశంశా సేవపత్రాలు అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వారు కాలేజీకి చేస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి వారికి ప్రశంశా సేవపత్రాలను అందజేశారు. నర్సింగ్ కాలేజ్ లో విధులు నిర్వర్తిస్తున్న షీభారాణి, భరణికుమార్ రెడ్డి, సురేష్, అంజనమ్మ, అనిల్ లకు జిల్లా కలెక్టర్ సంతోష్ చేతులమీదుగా ప్రశంశాపత్రాలు అందుకున్నారు. వీరికి కాలేజ్ ప్రిన్సిపాల్ హన్మంతమ్మ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి లు అభినందనలు తెలిపారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల, జనవరి 26 ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అలంపూర్ చౌరస్తాలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు స్థానిక నేతలతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే పదవ బెటాలియన్ లో కమాండెంట్ సాంబయ్య, కోదండపురం సిఐ కార్యాలయంలో అల్లంపూర్ సిఐ రవిబాబు, ఇటికాల పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటేష్, తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నరేందర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దీన్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రవికుమార్,ఎర్రవల్లి తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ నరేష్, ప్రభుత్వ ఆసుపత్రిలో డా.రాధిక, సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ రంగారెడ్డి, సెంట్రల్ బ్యాంకులో మేనేజర్ షఫీ ఉల్లా, పంచాయతీకార్యాలయాలలో పంచాయతీకార్యదర్శులు.ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అలాగే ఎర్రవల్లి సరస్వతి టెక్నో పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి ఘనంగా జాతీయ జెండాలను ఎగురవేశారు. విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలు ధరించి వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జెండా ఎగరవేసిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు. కార్యాలయాల అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కల్వకుర్తి పట్టణంలోని వృద్ధాశ్రమంలో

**కల్వకుర్తి, జనవరి 26, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని పీబిఎస్, ప్రభుత్వ వృద్ధాశ్రమంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను వృద్ధాశ్రమ నిర్వాహకులు పి.వెంకటయ్యతో కలిసి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆవిష్కరించారు. అంతకుముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతి పిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు వారు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధాశ్రమ నిర్వహణకు చేయుతగా నిలుస్తామని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బట్టలను నిర్వాహకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు జమ్ముల శ్రీకాంత్, ఆంజనేయులు, వృద్ధులు, హోం కో ఆర్డినేటర్ పద్మ, అసిస్టెంట్ హోమ్ కోఆర్డినేటర్ పరమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంస పత్రాన్ని అందుకున్న తహసీల్దార్



ఉత్తమ సేవ అవార్డు అందుకుంటున్న తహసీల్దార్

**కొత్తకోట జనవరి 26 ప్రభాతవార్త :** విధులనే దైవంగా భావించి సామాన్యులకు కూడా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే విదంగా పని చేసిన కొత్తకోట తహశీల్దార్ వెంకటేశ్వర్లు ఆదివారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సేవ పురస్కార కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని దీని ద్వారా నా బాధ్యతలు మరింత గుర్తు చేసిందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సరైన నిరుపేదలకు అందేవిధంగా నా వంతు సహకారం ఉంటుందని తెలిపారు.

# ఊరూరా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



వంగూరులో..



జడ్చర్ల ఎబివిపి అధ్వర్యంలో..



నవాబుపేట ఎంపిడిఓ కార్యాలయంలో..



పెబ్బేర్ పోలీస్ స్టేషన్లో



ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో



అమరచింతలో ..



పాన్‌గల్ తహశీల్దార్ కార్యాలయం లో..



కొత్తకోటలో..



బిజినేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..





బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో..



భూత్పూర్‌లోని ఠాగూర్ స్కూల్‌లో..



కృష్ణలో మహనీయులకు నివాళులర్పిస్తున్న దృశ్యం

**వంగూరు, జనవరి26 ప్రభాతవార్త:** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వంగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు యువజన సంఘాలు, కుల సంఘాలు, వివిధ పార్టీ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు తహసీల్దార్ కార్యాలయానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు గ్రామంలోని పురవీధుల గుండా ప్రభాత బేరిని నిర్వహించి మహనీయుల స్మరణతో నినాదాలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ మురళీమోహన్, పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై మహేందర్, మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో విజయభాస్కర్, మహిళా సమైక్య కార్యాలయం ముందు ఏపీఎం చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్ రావు, అంబేద్కర్ యువజన సంఘం ముందు మీసాల స్వామి, వివిధ చోట్ల సంబంధిత అధికారులు నాయకులు ప్రజలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

### గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జడ్చర్ల, జనవరి 26 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జడ్చర్ల శాఖ ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ చౌరస్తాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ విచ్చేసి జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ కల్పించిన హక్కుల ద్వారానే నేడు మనం భారతదేశంలో స్వేచ్ఛగా జీవించగల్గుతున్నాం. అదేవిధంగా మనం చదువుతున్నటువంటి చదువులు పొందుతున్నటువంటి సౌకర్యాలు అన్ని కూడా భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుగా చెప్పుకోవచ్చు.ప్రపంచంలో ఏ దేశంలో లేనటువంటి రాజ్యాంగం మన భారతదేశంలో ఉన్నందుకు మనమంతా సంతోషించాల్సినటువంటి విషయం. అదేవిధంగా భారతదేశంలో ఎలాంటి అవినీతి అక్రమాలు చేసిన వారు ఎంతటి వారైనా వారందరికీ శిక్షలు పడుతున్నాయంటే భారత రాజ్యాంగంలో వున్న సెక్షన్ల ద్వారనే కాబట్టి ప్రతి ఒక్కరు కూడా భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను నిర్వర్తించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ,,నగర కార్యదర్శి రాఘవేందర్, జిల్లా ,హాస్టల్ కన్వీనర్ నరేష్, విభాగ్ సోషల్ మీడియా మారుతి స్వామి, నవనీత్ ,రవీందర్ ,జై కృష్ణ, శివ ,విజయ్, శోభారాణి ,నవనీత, పద్మావతి ,దివ్య తదితరులు పాల్గొన్నారు.

### నవాబుపేటలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నవాబుపేట, జనవరి 26 ప్రభాతవార్త :** నవాబుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు మండల పరిషత్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కార్యాలయంలో జయరాం నాయక్ అధికారులు జెండా ఎగరవేసారు. పాఠశాలలు ప్రైవేటు పాఠశాల విద్యార్థుల ర్యాలీలతో మండల కేంద్రంలోవిద్యార్థుల నృత్యాలు ర్యాలీలతో మహనీయులను తలుచుకుంటూ సాగిన 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థుల పాటలు ప్రదర్శనలతో రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ సిద్ధార్థ స్కూల్ చాణక్య హైస్కూల్ విద్యార్థులు గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపు కున్నారు.

**పోలీస్ స్టేషన్‌లో...** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా జాతీయ జెండాను నవాబుపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విక్రమ్ జెండాను ఆవిష్కరించారు.సర్వసత్తాక,సామ్యవాద, లౌకిక,ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా భారతదేశ అవతరించిన రోజు అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నవాబుపేట పోలీస్ అధికారులు,మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వెల్దండ, జనవరి 26, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గిరి, రిక్రియేషన్ క్లబ్ వద్ద అధ్యక్షులు యెన్నం కృష్ణారెడ్డి, స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ కురుమూర్తి, సింగిల్ విండో కార్యాలయం వద్ద జూపల్లి భాస్కర్‌రావు, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద కార్తీక్‌కుమార్, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ సూర్యనాయక్, వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం రాములునాయక్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ శోభారాణి, పశువైద్య ఆసుపత్రి వద్ద పశువైద్యాధికారి శ్యాంసుందర్, విజయడైరీ వద్ద యాకుబ్, బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మోతిలాల్‌నాయక్, మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీధర్, బీసీ వసతి గృహం వద్ద వార్డెన్ రామకృష్ణ,హైస్కూల్‌లో జీహెచ్‌ఎంరవీందర్, మైనార్టీ ఆధ్వర్యంలో సంఘం ఆధ్వర్యంలో రషీద్‌తో పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

### పెబ్బేరులో గణతంత్ర దినోత్సవం వేడుకలు

**పెబ్బేరు జనవరి 26 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలో ఆదివారం రోజు వైభవంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై సిహెచ్ హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు ఇచ్చినటువంటి హక్కులు బాధ్యతలను గుర్తించి నడుచుకోవాలని దేశ అభివృద్ధిలో విద్యాభివృద్ధిలో గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా యువత చెడు దారిలో వెళ్లకుండా వారి ఉన్నత శిఖరాలు మంచి స్థాయి గుర్తింపు తెచ్చుకోవాలని వారికి తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మార్వో ఆఫీస్ లో తహశీల్దార్ లక్ష్మి, మండల ప్రజా పరిషత్ ఆఫీసులో ఎంపీడీఓ రవీందర్, మున్సిపల్ ఆఫీసులో గణేష్ బాబు, ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో హరినాథ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్లో చైర్మన్ ప్రమోదీని రెడ్డి, సింగిల్ విండో ఆఫీసులో గౌని కోదండరాంరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసులో ఏఓ షేక్ మున్న, పెబ్బేర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జి బాలవర్ధన్, గ్రంథాలయం లో,స్థానిక సుభాష్ చౌరస్తా వివేకానంద చౌరస్తా యువజన సంఘాల ఆధ్వర్యంలో జండా ఎగరేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో పట్టణ ప్రముఖులు యువజన సంఘాలు తాజా మాజీ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

### ఆత్మకూరులో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు జనవరి 26 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం తెల్లవారుజామునుంచే ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ భేరి నిర్వహించి పలు సంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ చాంద్ పాషా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ శ్రీ రామ్ రెడ్డి, ఆత్మకూర్ పోలీస్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో సిఐ శివకుమార్, తదితరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలల సైతం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

### అమరచింతలో గణతంత్ర దినోత్సవం వేడుకలు

**అమరచింత జనవరి 26 ప్రభాతవార్త :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అమరచింత మండల కేంద్రంలోని ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయంలో దగ్గర ఏర్పాటుచేసిన జాతీయ జెండాను తహశీల్దార్ రవికుమార్ ఎంపీడీఓ కార్యాలయంలో శ్రీనివాసులు వ్యవసాయ కార్యాలయంలో ఏఓ అరవింద పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై సురేష్ కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వివిధ స్వతంత్ర సమరయోధుల వేషధారణలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అమరచింత పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ,టిడిపి అధ్యక్షులు మోది మనోహరాజ్ ,ఏబీవీపీ నాయకులు వినోద్ కుమార్ ,జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు వివిధ కార్యాలయంలో ఆయా శాఖలకు చెందిన అధికారులు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయనాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు

**పాన్‌గల్ జనవరి 26 ప్రభాతవార్త :** మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు గ్రామపంచాయతీ ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండా రెపరెపలాడింది ఉదయం తెల్లవారుజాము నుంచే పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ భేరి నిర్వహించి జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ రామదాసు ఎంఆర్సి భవనంపై ఎంఈఓ శ్రీనివాసులుశాఖ గ్రంథాలయం ఎదుట జిల్లాగ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ సింగిల్‌విండో కార్యాలయంపై వైస్ చైర్మన్ బాలయ్య, రైతు వేదిక ఎదుట ఏడి చంద్ర శేఖర్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై డాక్టర్ చంద్ర శేఖర్ ,మండల పరిషత్ కార్యాలయం పై ఎంపీడీఓ గోవిందరావు ,తహశీల్దార్ కార్యాలయం పై తహశీల్దార్ సత్యనారాయణ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

### ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

బిజినేపల్లి జనవరి 26 ప్రభాతవార్త : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పాఠశాలల వద్ద జాతీయ పతాకాలను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. తహసిల్దార్ జనంపల్లి శ్రీరాములు జాతీయ జెండా ఎగరవేసి మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణ భారత్, విరాసత్ ఔర్ వికాస్ అనే ఇతివృత్తంతో ఈసారి గణతంత్ర వేడుకలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఎంపీడీవో కథలప్ప, వ్యవసాయ అధికారి నీతి రెడ్డి, ఐకెపి ఎపిఎం రజిత, పిఎసిఎస్ చైర్మన్ ఎన్ బాలరాజ్ గౌడ్, ఎస్ఐ కే శ్రీనివాసులు, ఎంఈఓ రఘునాథ శర్మ, పాలెం కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏడి పుష్పావతి,ఏడిఆర్ వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ టి. శశికళ, గాంధీ విగ్రహం వద్ద రిటైర్డ్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ , నవోదయ ప్రిన్సిపల్ భాస్కర్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. నాయబ్ తాసిల్దార్ రవి కుమార్, పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

### మద్దూర్లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

మద్దూర్, జనవరి 26 ప్రభాతవార్త: మద్దూర్ మండల కేంద్రంలో ఆదివారం రోజు 76వ గణతంత్ర దినోత్సవాన్ని స్థానిక తహసిల్దార్ కార్యాలయంపైన తహసిల్దార్ మహేష్‌గౌడ్ జాతీయ జెండా ఎగురవేశారు. మద్దూరు మండల కేంద్రంలోని గీతాంజలి హై స్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్ చాణిక్య ఉన్నత పాఠశాల, శారద హైస్కూల్, భావ్యం స్కూల్, పోలీస్ స్టేషన్లో దగ్గర జాతీయ జెండా ఎగురవేశారు. ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కటకం విజయ్ కుమార్, వెంకట్‌రెడ్డి, స్థానిక ఎస్సై రామ్ లాల్ పాల్గొన్నారు.

### ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కోయిలకొండ, జనవరి 26 ప్రభాతవార్త : కోయిలకొండ మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుక వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రమైన కోయిలకొండలో తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజాగణేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కాళ్ళప్ప, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి వేమారెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై భాస్కర్ రెడ్డి, బీసీ హస్టల్లో వార్డెన్ రాధాకృష్ణ, ఎస్సీ హస్టల్లో వార్డెన్ సత్యనారాయణరెడ్డి తదితర కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన శ్వేతా విద్యా మందిర్ విద్యార్థులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కోయిలకొండ లోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో విద్యార్థులు చేసిన విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఘనంగా గణతంత్ర దినోత్సవం

కొత్తకోట జనవరి 26 ప్రభాతవార్త : కొత్తకోట మున్సిపాలిటీలో కేంద్రం, మండలంలోని ఆయా గ్రామపంచాయతీలో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అధికారులు, చైర్మెన్లు, అధ్యక్షులు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బాలానగర్, జనవరి 26 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంతోపాటు ప్రతి గ్రామంలో ప్రతి పాఠశాల ఆవరణలో, ప్రతి కార్యాలయం ముందు మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాలానగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై తిరుపాజి, తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అనిల్ కుమార్ రెడ్డి, ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలలో జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పలు పాఠశాలలో నిర్వహించిన దేశభక్తి గేయాలు, నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

### ఘనంగా గణతంత్ర దినోత్సవం

**మహ్మదాబాద్, జనవరి 26 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో , ప్రైవేట్ పాఠశాలల్లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో పిల్లలకు మహాత్మా గాంధీ, స్వామి వివేకానంద, బాలగంగాధర్ తిలక్, చత్రపతి శివాజీ, ఝాన్సీ లక్ష్మిబాయి, పోలీస్, ఆర్మీ జవాన్ వివిధ వేషధారణలో పిల్లలను అలంకరించి మండల కేంద్రంతో పాటు గ్రామాలలో, వీధులలో భారత్ మాతాకీ జై,జైజవాన్ జైకిసాన్ వంటి నినాదాలతో, బ్యాండ్ మేళంతో, దేశభక్తి పాటలకు నృత్యాలు చేస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వివిధ రకాల స్వాతంత్ర సమర యోధుల వేషాలు వేసి ఆనందపడ్డారు.

### గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కృష్ణ, జనవరి 26 ప్రభాతవార్త :** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధి 13 గ్రామాల్లో వాడవాడలా పాఠశాలలో, గ్రామపంచాయతీలో, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు మండల పరిషత్, తహసిల్దార్, పోలీస్ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో జానయ్య, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బి.వెంకటేష్ ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని అమలు చేసిన దినంగా జరుపుకుంటున్నామని, దేశం స్వతంత్రం కోసం అనేక మహనీయులు ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు, అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు.

### ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బాలానగర్, జనవరి 26 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంతోపాటు ప్రతి గ్రామంలో ప్రతి పాఠశాల ఆవరణలో, ప్రతి కార్యాలయం ముందు మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాలానగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై తిరుపాజి, తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అనిల్ కుమార్ రెడ్డి, ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలలో జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పలు పాఠశాలలో నిర్వహించిన దేశభక్తి గేయాలు, నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

### భూత్పూర్‌లో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు

**భూత్పూర్, జనవరి 26, ప్రభాతవార్త :** భారత జాతీయ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం భూత్పూర్ పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు.ఆయా ప్రభుత్వ కార్యాలయాలు,విద్యాలయాల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.ప్రభాత సమయాన ఆయా పాఠశాలల బాలబాలికలు జాతీయ ప్రభోద గీతాలు, స్వాతంత్ర్య సమరయోధుల నినాదాలతో ప్రభాత్‌భేరి నిర్వహించారు.మున్సిపాలిటీ కార్యాలయంపై మేనేజర్ శంకర్‌నాయక్ జెండా ఎగురవేయగా, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఇతర కౌన్సిలర్లు పాల్గొన్నారు.భూత్పూర్ ప్రాథమిక పాంశాల వద్ద హెచ్‌ఎం దస్తయ్య, వాల్యాతండా ప్రాథమిక పాఠశాల వద్ద హెచ్ఎం రవిచంచల జాతీయ జెండాలెగురవేశారు.న్యూ ఎరా ట్యాలెంట్ స్కూల్ వద్ద కరస్పాండెంట్ క్రాంతికుమార్,సాహితీ కాన్సెప్ట్ స్కూల్‌వద్ద సత్యనారాయణ,ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌వద్ద కరస్పాండెంట్ గోదుగు వేదాంత వెంకటయ్య, అమిస్తాపూర్ దయానంద విద్యామందిర్‌పై కరస్పాండెంట్ సురేందర్‌గౌడ్, అన్నాసాగర్ సన్‌రైజ్‌గ్లోబల్ స్కూల్ వద్ద కరస్పాండెంట్ కృష్ణమోహన్,తాటికొండ శ్రీసరస్వతీ విద్యామందిర్ వద్ద కరస్పాండెంట్ శ్రీనివాసులు జాతీయ జెండాలెగుర వేసి గణతంత్ర వేడుకలు నిర్వహించారు. భూత్పూర్ పట్టణ కేంద్రంలోని ఠాగూర్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు ఆలపించిన జాతీయ గీతాలు,నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ గోదుగు వేదాంతం వెంకటయ్య,ప్రిన్సిపాల్ చాముండేశ్వరీలు చిన్నారి బాలబాలికలకు బహుమతులు అందజేశారు.

## మావోల లేఖతో లక్ష్మారెడ్డికి సంబంధం లేదు..

- ఆయన అలాంటి పనులు చేయరు
- కొందరు చిల్లర బీఆర్ఎస్ నాయకుల పనే..
- మీడియాతో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి26, ప్రభావార్త:** గతంలో వచ్చిన మొన్న వచ్చిన మావోల పేరుతో తనకు వచ్చిన లేఖలకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి సంబంధం లేదని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం జడ్చర్ల తాసిల్దార్ కార్యాలయంలో జెండావిష్కరణకు ఆయన హాజరై అనంతరం మీడియాతో మాట్లాడారు. కావాలనే లక్ష్మారెడ్డి పేరు బద్నాం చేయాలని కొందరు చిల్లర బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని చెప్పారు. అందుకే లచ్చన్న దళం పేరుతో లేఖ పంపారని చెప్పారు. చిల్లర నాయకులను పార్టీలో పెట్టుకోవద్దని సూచించారు. స్థానిక ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో తనపై బురద చల్లే ప్రయత్నంలో భాగంగా ఇలాంటి పనులు చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. గతంలో తనకు అందిన లేఖను పోలీసులకు అందజేయడంతో విచారణ చేసి ముగ్గురిని అరెస్ట్ చేశారని రెండు రోజుల కిందట లచ్చన్న దళం పేరుతో వచ్చిన లేఖను కూడా పోలీసులకు అందజేసినట్లు తెలిపారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**చిన్నచింతకుంట, జనవరి 26 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం గ్రామగ్రామాన మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎల్లన్న, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఉపాధి కార్యాలయంలో ఏపీవో నవీన్ కుమార్, మహిళా సమాఖ్య లో ఏపిఎం విష్ణు చారి, వ్యవసాయలో ఏవో రాజేష్ కన్నా, పోలీస్ స్టేషన్ ఎస్సై ఆర్‌శేఖర్,ప్రభుత్వ ఆసుపత్రి, గ్రామ సచివాలయం, ఎస్సీ, బీసీసంక్షేమహాస్టల్,ప్రభుత్వపాఠశాలలో,అంగన్వాడి కేంద్రాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. భారత రాజ్యాంగాన్నికి అనుగుణంగా ప్రతి పౌరుడు నడుచుకోవాలని అధికారులు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాలలో జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. లాల్ కోట జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి మండల కేంద్రంలోని సాందీప ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే జాతీయ నేతల వేషధారణ ఆకట్టుకుంది ఎస్ఐ శేఖర్ చిన్నారులకు బహుమతులను అందించారు.


అధికారులతో గ్రామస్తుల వాగ్వాదం

**ఆహ్వానించి..అవమానిస్తారా...** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్, తహసిల్దార్ కార్యాలయ అధికారులు వివిధ శాఖలతోపాటు గ్రామంలోని ప్రముఖులకు ఆదివారం ఉదయం 9 గంటలకు జాతీయ జెండాను ఎగరవేస్తామని ఆహ్వానించి 8:45 లోపే గ్రామ ప్రముఖులు లేకుండానే అధికారులు మాత్రమే జాతీయ జెండాను ఎగరవేయడంపై అధికార, ప్రతిపక్షాలు, గ్రామ ప్రముఖులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు.గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించి.. అవమానిస్తారంటూ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ ఎల్లన్న లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.జాతీయ జెండాను ఎగరవేసే సమయం మార్పు చేసినప్పుడు గ్రామ ప్రముఖులకు సమాచారం ఇవ్వకుండా ఆనవాయితీకి విరుద్ధంగా అధికారులే జాతీయ జెండాను ఎగరవేయటమేంటని వారు ప్రశ్నించారు. జాతీయ జెండా ఎగరవేసే సమయం మార్పు సమాచారం ఇవ్వకపోవడం తప్పేనని ఇలాంటి పొరపాట్లు మరోమారు జరగకుండా చూస్తామని గ్రామ ప్రముఖులకు అధికారులు క్షమాపణలు చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. అధికారుల సమన్వయ లోపం కారణంగానే ఇలాంటి పొరపాట్లు జరిగాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## నిజమైన అర్హులకు లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి**

**వనపర్తిప్రతినిధి జనవరి26 ప్రభాతవార్త :** పారద౯్శకంగా, పార్టీలకు అతీతంగా నిజమైన అర్హులకు పథకాల లబ్ధిచేకూర్చడమే ప్రభుత్వలక్ష్యమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చి న్నారెడ్డి అన్నారు. ఆదివారం శ్రీరం గాపూర్ మం డల పరిధిలోని నాగశా నిపల్లి గ్రామంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్‌గంగ్వార్‌తో కలిసి ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు,రైతుభరోసా పథకాలను ప్రా రంభించారు. గ్రామసభల ద్వారా ఆమోదం పొంది న లబ్ధిదారులకు పథకాల మంజూరు పత్రాలను అందజేశారు.ఈసందర్భంగా చిన్నారెడ్డి మాట్లా డు తూ నిజమైన అర్హులకు పథకాల లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించి పథకాలకు అర్హుల జాబితా సిద్ధం చేసి వారికి పథకాల లబ్ధి చేకూరు స్తోందన్నారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే దరఖాస్తులు చేసు కో వచ్చని, పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారికి పథకాల లబ్ధి చేకూ ర్చేందుకు కృషిచేస్తోందన్నారు.ఇది నిరంతర ప్రక్రి యని, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే మళ్లీ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పా రు. మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్, ఎంపీ డీఓ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో..

**నాగర్‌కర్నూల్, జనవరి26, ప్రభావార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని గీతాంజలి అప్పర్ ప్రైమరీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలలో విద్యార్థుల నృత్యాలు అందరినీ అలరించాయి, వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




### గోపాల్‌దిన్నె, బట్లదిన్నె గ్రామాలలో నాలుగు సంక్షేమ పథకాల

## లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీల పంపిణీ

**అర్హత ఉన్న పథకాలు అందలేదని గ్రామస్తుల ఆరోపణ**

**మళ్లీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామంటున్న అధికారులు**


ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న అధికారులు

**ఇటిక్యాల,జనవరి26 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్తగా రేషన్ కార్డులు, భూమి లేని నిరుపేద కూలీల కు ఏడాదికి రూ. 12 వేలు అందించే ఇందిర మ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఇప్పటికే గ్రామాల లో పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహించి గుర్తించిన లబ్ధిదారులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గోపాల్ దీన్నె ఎర్రవల్లి మండలంలోని బట్లదిన్నె గ్రామాలలో పై నాలుగు పథకాల లబ్ధిదారులకు ప్రొసీ డింగ్ కాపీలను పంపిణీ చేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల 46, కొత్త రేషన్ కార్డులు 11, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 27 మంది లబ్ధిదారులు గుర్తించగా వారికి గ్రామంలో జిల్లా రెవెన్యూ జాయింట్ కలెక్టర్ లక్ష్మీనారాయణ, ప్రత్యేక అధికారి రమేష్ బాబు, తాహసిల్దార్ నరేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, సింగల్ విండో చైర్మన్ రంగారెడ్డి హాజరై లబ్ధిదారు లకు నాలుగు పథకాలకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను పంపిణీ చేశారు. అదేవిధంగా గోపాల్ దిన్నె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 64, కొత్త రేషన్ కార్డులు 15. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 23, మంది లబ్ధిదారులను గుర్తించగా అలాగే వ్యవసాయ సాగు భూములు చేసుకుంటున్న రైతులు 416 మంది కూడా రైతు భరోసా అందుకోనున్నారు. నాలుగు పథకాలకు సంబంధించిన మంజూరు ప్రొసీడింగ్ కాపీలను వ్యవసాయ శాఖ ఏడిఏ ప్రత్యేక అధికారి సంగీతలక్ష్మి, ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్, తాహసిల్దార్ నరేందర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పై రెండు గ్రామాలలో కూడా అర్హత ఉన్న మాకు ఇందిరమ్మ ఇండ్లు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. కొత్త రేషన్ కార్డులు అందలేదని అన్నీ ఉన్నవారికి వచ్చాయని అధికారులతో వాపోయారు. అర్హత ఉంటే తిరిగి మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాలని అలాంటి వారికి పథకాలు అందేలా చూస్తామని చెప్పడంతో పథకాలు రానివారు శాంతించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మనోహర్, ఆర్ఐలు భీమ్‌సేన్ రావు, మదన్ మోహన్, పంచాయతీ కార్యదర్శులు వెంకటనారాయణ, రాజశేఖర్, రామకృష్ణ, మద్దిలేటి, రెవెన్యూ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్లు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదేండ్లలో ఒక్క ఇల్లు ఇవ్వలేదు...

**ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చింది బిఆర్ఎస్ ...**

**మోడల్ విలేజ్‌గా మిట్టసదగోడు.**

**105 గృహాలు 85 రేషన్ కార్డులు**

**ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సుభిక్షం**

**అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**


లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**వంగూరు, జనవరి 26 ప్రభాతవార్త:**పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చి నీళ్ల నిధులు నియామకాల పేర్లతో గద్దెనెక్కిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రజలకు ఒక ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వలేని దీనస్థితిలో ఉండి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెంవేర్చకుండా స్వలాభాల కోసమే ఆరాటపడ్డారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల పథకాలలో భాగంగా రైతు ప్రయోజనాల కోసం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, రైతు భరోసా లాంటి కార్యక్రమాలకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా శ్రీకారం చుట్టాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా... అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం మిట్ట సదగోడు గ్రామాన్ని పైలట్ మాటలు విలేజ్‌గా ఎంపిక చేశారు. ఆదివారం పైలెట్ మోడల్ విలేజ్‌గా ఎంపికైన మిట్ట సదగోడు గ్రామంలో నిర్వహించిన సమావేశానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు కేవీయన్‌రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మఇల్లు, రేషన్ కార్డులు రైతు భరోసా లాంటి పథకాలలో ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్లను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదోడి కి అందించాల్సిన రేషన్ కార్డు ఇల్లు కూడా అందించకపోవడంతో రాష్ట్ర ప్రజలు అసహనానికి గురయ్యారని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బిఆర్ఎస్ పాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చి రాష్ట్ర ప్రజలపై పెను భారం మోపారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో మెలుగుతారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉండి పక్కా గృహాల కల్పనను నెరవేర్చేందుకు, రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాటు రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.6 వేలను అందించేందుకు రూపకల్పన సిద్ధం చేసి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించడం శుభసూచికమన్నారు. మోడల్ విలేజ్‌గా ఎంపిక చేయడం గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. గ్రామానికి 105 ఇండ్లు, 85 రేషన్ కార్డులు మంజూరు కాగా మరికొంతమంది దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు కూడా మంజూరు చేయించి అందిస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక కేటీఆర్, హరీష్‌రావులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన సూచించారు. రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన పోరాడుతూ చిత్తశుద్ధితో పనిచేస్తూ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందించి రాష్ట్ర ప్రజలను అభివృద్ధిపరిచే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రాష్ట్ర అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్‌రావు, ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కుడుముల సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారాయణరెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ మురళీమోహన్, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో విజయభాస్కర్, వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని, ఏపీఎం చంద్రయాన్, పంచాయతీ కార్యదర్శి మహేందర్, వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసేవాడే నిజమైన కార్యకర్త

**- మున్సిపల్ చైర్మన్ పదవీ విరమణ సభలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**


మున్సిపల్ చైర్మన్ పదవీవిరమణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్,చిత్రంలో మాజీ ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్,జనవరి 26,ప్రభాతవార్త :** పార్టీ కోసం అంకితభావంతో పనిచేసేవాడే నిజమైన కార్యకర్తని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.పార్టీనంటిపెట్టుకుని ఎల్లవేళలా కష్టపడి పనిచేసిపార్టీని సత్తాలోకి తీసుకువచ్చే కనీస బాధ్యత కార్యకర్త,నాయకునిపై ఉంటుందని పేర్కొన్నారు.ఆదివారం భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,కౌన్సిలర్ల పదవీ విరమణ,వీడ్కోలు సమావేశం స్థానిక కెఎంఆర్ ఫ:క్షన్‌హాల్‌లో ఘనంగా జరిగింది.ఈవీడ్కోలు సమావేశానికి మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్,మాజీ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగాహాజరయ్యారు.పదవీవిరమణ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గంతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున భూత్పూర్ పట్టణ కేంద్రంలో భారీ ప్రదర్శన,ర్యాలీ నిర్వహించి స్థానిక కెఎంఆర్ ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. పదవీ విరమణ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, ఇతర కౌన్సిలర్లను మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలు శాలువలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజాసేవకు పదవులు ముఖ్యం కాదని,పదవులు లేకున్నా ప్రజాసేవకు అంకితం అయ్యేవాడే నిజమైన ప్రజాసేవకుడని అన్నారు.పార్టీ ఓడిపోవడానికి ఓ కార్యకర్తే బాధ్యుడయ్యే అవకాశముందన్నారు.తన ఐదేళ్ల పాలనలో చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ మున్సిపాలిటీని జాతీయ స్థాయిలో గుర్తించే స్థాయికి తీసుకువచ్చాడన్నారు. మున్సిపల్ చైర్మన్ పదవీకాలం ముగిసి నప్పటికి పార్టీ మండల అధ్యక్షుడిగా తన సేవలు బీఆర్ఎస్‌కు ఎంతో అవసరమని పేర్కొన్నారు.

**పనిచేసేవాడికి పార్టీలో గుర్తింపు ఉంటుంది:**

**మాజీ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి**

పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ పనిచేసేవాడిని పార్టీ ఎల్లప్పుడు గుర్తిస్తుందని సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.ఎన్నికల్లో గెలుపోటములు సహజమని,కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలన్నట్లు తమ పార్టీ గత ఎన్నికల్లో ఓడిపోవడానికి ఎన్నో కారణాలుగా చెప్పవచ్చని,రెండు దఫాలు తమ పార్టీ రాష్ట్రంలో అధికారం చెలాయించిందని చెప్పారు.కాంగ్రెస్ కల్లబొల్లి మాటలకు ప్రజలు నమ్మి మోసపోయారని పేర్కొన్నారు.రాబోయే కాలం మనదేనని,రానున్న ఎన్నికల్లో ప్రతి నాయకుడు,కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ విజయానికి కృషిచేయాలని అన్నారు. భూత్పూర్ మండల పార్టీ అధ్యక్షుడిగా,మున్సిపల్ చైర్మన్‌గా సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ విశిష్ట సేవలందించా రని పేర్కొన్నారు.తన ఐదేళ్ల పాలనలో కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీకి దాదాపుగా రు.45వేల కోట్ల నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,పార్టీ నాయకులు పదవీ విరమణ చేసిన కౌన్సిలర్లు బాలకోటి, గోపాల్, తూము శ్రీనివాస్‌రెడ్డి,గడ్డం నాగమ్మ,రామకృష్ణ,కెంద్యాల శ్రీనివాస్ గౌడ్,కోఆప్షన్ సభ్యులు అజీజ్,జాకీర్‌తో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,మనెమోని సత్యనారాయణ,టి.మురళీధర్‌గౌడ్, నరేష్‌గౌడ్,మొల్గర నర్సింహులు గౌడ్,రాచూరి చంద్రమౌళి మేకల సత్యనారాయ ణ,సత్తూర్ చంద్రశేఖర్ గౌడ్ ఆకుల వెంకటయ్య,సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ రాకేష్‌గౌడ్,సత్తూర్ తిరుపతయ్య గౌడ్,గడ్డం యాదయ్య,మొహ్మద్‌సాధిక్, మొహ్మద్ ఆహ్మద్, మొహ్మద్ షేక్ యాసిన్,గడ్డం రాములు,రాము రాథోడ్,గడ్డం ప్రేమ్‌కుమార్ ఇప్పలపల్లి రామేశ్వరరావు,గొడుగు వెంకటరాజు,పులగుర్ల మల్లేష్,రమేష్‌చందర్,బీక్యానాయక్,ఆగిరి సత్యం,సత్తూర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- రఘుపతి పేటకు 1 కోటి 53 లక్షల ఇందిరమ్మ రైతు భరోసా
- మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- కల్వకుర్తి అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తా

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**


లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీ అందజేస్తున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, జనవరి 26 ప్రభాతవార్త:**ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా 4 పథకాలను ప్రారంభించారు. అందులో భాగంగా మండలంలోని రఘుపతి పేట గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల పథకాల కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట రాములు అధ్యక్షతన నిర్వహించిన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గత పది ఏళ్లుగా ఏ ఒక్క లబ్ధిదారునికి రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని టిఆర్ఎస్ పాలకులపై నిప్పులు చేరిగారు. రైతు భరోసా పథకంలో భాగంగా ఒక్క రఘుపతిపేట గ్రామానికి ఒక కోటి 53 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న గత పాలకులు గ్రామాల్లో ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గృహ జ్యోతి గృహలక్ష్మి లాంటి ఎన్నో సంక్షేమ పథకాలతో మహిళ అభ్యుదయానికి మహిళా సాధికారతకు సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత వాసి కావడం మన అదృష్టమని సీఎం రేవంత్ రెడ్డి హయాంలో కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

**రఘుపతిపేట్‌కు మంజూరైన పథకాలు...** మండల పరిధిలోని రఘుపతి పేట గ్రామానికి ఆదివారం ప్రారంభించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగ 136 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. 799 మందికి రైతు భరోసా పథకం కింద కోటి 53 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. 77 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారులుగా గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతే కాకుండా 184 మందికి నూతనంగా రేషన్ కార్డులను అందజేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజు కుమార్ యాదవ్,ఆర్డీఓ శీనునాయక్, తాసిల్దార్ ఇబ్రహీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలెపు కొండల్ ,రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు హరీష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శిలు స్థానిక నాయకులు తదితరులున్నారు.

## జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలి : జిల్లా కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్

**నారాయణపేటటౌన్, జనవరి 26 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పున రంకితమవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్‌మైదానంలో ఏర్పాటుచేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డితో కలిసి కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్క రించారు. పరేడ్ మైదానంలో పోలీసు గౌరవం దనాన్ని స్వీకరించారు. అందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులకు ఘన నివాళులు అర్పిస్తూ కలెక్టర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ,హరిత తెలంగాణ, స్వచ్ఛ తెలంగాణ జలసిరుల తెలంగాణ వైపు కదులుతోందని తెలిపారు.నారాయణపేట చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి చెందిందని, తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు, కార్యక్రమాలను రూపొందిస్తూ అమలు చేస్తోందన్నారు. అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయం సృష్టించేలా. మన తెలంగాణ ప్రభుత్వం యువ తకు ఉపాధి, ఉద్యోగాల కల్పన, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టిందన్నారు. రాజీవ్ ఆరో గ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలుచే యడంతో పాటు, ఈ పథకం కింద పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో, రాజీ వ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.5లక్షల నుంచి రూ. 10లక్షలకు పెంచి అమలు చేస్తున్నామని, ఈ పథకం వల్ల జిల్లాలో 11,534 మంది పేదలు చికిత్సలు పొందగలిగారనీ, దీని ద్వారా పేదలకు 29.20కోట్ల రూపాయల లబ్ధిచేకూరిందని చెప్పారు.ఈ పథకం కింద ఈ ఒక్క సంవత్సరంలోనే 4లక్షల 50వేల గృహాలు నిర్మించ తలపెట్టడం జరిగిందని ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకం కింద కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్ర మాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వంఅమలు చేస్తోందని, ఈ పథకం కింద జిల్లాలో 68,735 మందికి లబ్ధి చేకూరుతుందని, ఇప్పటి వరకూ వినియోగదారు లకు 1,31,701 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయ డం జరిగిందని, ప్రభుత్వం 3.33 కోట్ల రూపా యల సబ్సిడీ అందించినట్లు వివరించారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోందని, జిల్లాలో ఇప్పటివరకూ 1,17,608 జీరో బిల్లులు జారీచేయడం జరిగిందని, మొత్తం 75,380 కుటుంబాలకు ఈ పథకంతో లబ్ధి చేకూరుతోందన్నారు. ఈపథకం కింద ఇప్పటివరకూ ప్రభుత్వం 15.32కోట్ల రూపాయల సబ్సిడీ అందజేసిందని ఆమె తెలిపారు. దేశంలో ఎన్నడూ జరగని రీతిలో, ఇచ్చిన హామీ మేర కు 2లక్షల రూపాయల ఏకకాలంలో రుణం మాఫీ చేయడంతో రాష్ట్రంలోని రైతాంగం నేడు పండుగ జరుపుకుంటున్నారని, మన జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం కింద మొత్తం 66,206 మంది రైతన్నలకు 578.82 కోట్ల రూపాయల రుణ మాఫీ జరిగిందని వెల్లడించారు. దేశంలో ఎన్నడూ జరగని రీతిలో,ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో 102 కొనుగోలు కేంద్రాల ద్వారా 12,700 రైతుల నుండి 208.46 కోట్ల విలువైన 89,852 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, సన్నరకానికి క్వింటాల్ కు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం 8 సంవత్సరాల తర్వాత 01.11.2024 నుండి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటి వెల్ఫేర్ శాఖల ద్వారా నిర్వహించ బడుతున్న సంక్షేమహాస్టల్లు మరియు రెసిడెన్షియాల్ పాటశాలలో 40 శాతము డైట్ చార్జిలలో 16 సంవత్సరాల తర్వాత 200 శాతము కాస్మొటిక్ ఛార్జ్‌లు పెంచబడిందన్నారు. 2024,25 సంవత్సరానికి గాను వనమహోత్సవంలో భాగంగా నారాయణపేట జిల్లా స్థాయి సమన్వయ కమిటీ వారు 11.25 లక్షల మొక్కలు నాటాలని లక్షంగా చేసుకొని తేది:21.01.2025 నాటికీ జిల్లా వ్యాప్తంగా 13.127 లక్షల మొక్కలు నాటడం జరిగిందని, నిర్ణయించుకున్న లక్ష్యానికి 117 శాతానికి చేరుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తంలో నిర్ణయించుకున్న లక్ష్యాన్ని చేరుకున్న జిల్లాలలో నారాయణపేట జిల్లా మొదటి స్థానం లో ఉండటం గర్వించదగ్గ విషయం అన్నారు.పేద ఆడపిల్లల పెళ్ళి తల్లిదండ్రులకు భారం కాకుండా కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పేరుతో రూ. 1,00,116 రూపాయలు అందిస్తున్నామని, కళ్యాణలక్ష్మి పథకము ద్వారా 202425 సం.లో జిల్లాలో 4,180 మంది లబ్దిదారులకు రూ. 41.84 కోట్లు, షాదీ ముబారక్ పథకము ద్వారా 2024 25 సం.లో 440 మంది లబ్దిదారులకు రూ.4.40కోట్లు అంద్నిచడం జరిగిందన్నారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న శాసన సభ్యులు, అందరు ప్రజాప్రతినిదులు, జిల్లా అదనపు కలెక్టరు, జిల్లా ఎస్.పి, వివిధ శాఖల జిల్లా అధికారుల ను, స్వచ్ఛంద సేవ సంస్థలను, జిల్లా ప్రజలందరి నీ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికై మనమంతాపునరంకితమ వుదామని విజ్ఞప్తి చేస్తూ, ప్రగతి బాటలో ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్.ఎస్ అధికారి ప్రసాద్ రెడ్డి, ఆర్డీఓ రామచంద్రనాయక్, జిల్లా అదనపు ఎస్పి రియాజ్ హుల్ హాక్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు పనిచేయాలి

**గంజాయి మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం**

**వనపర్తి క్రైమ్ జనవరి 26 ప్రభాతవార్త :** జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు జిల్లా ఎస్పీ రా వుల గిరిధర్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికా రులకు సిబ్బందకి, ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు ఉద్యోగం రావడం అదృష్టంగా భావించి సక్రమం గా విధులు నిర్వహించి, ప్రజల ఆదరాభిమానా లు పొందాలని సూచించారు. ప్రజల్లో పోలీసు అధికారులు సిబ్బంది మమేకమై విధులు నిర్వహిం చినప్పుడే, ప్రజలకు ఎప్పుడూ గుర్తుండిపోతుందని తెలిపారు. పోలీ సులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల ధన, మాన ప్రాణాలను కా పాడటంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎంద రో వీర జవాన్లు ఉగ్రవాదులు, తీవ్రవాదులు, ఇతర సంఘ విద్రోహ శక్తులతో పోరాడి వారి ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు. వనపర్తి జిల్లాలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనడం జరుగుతుంది. ప్రతి గ్రామానికి గ్రామ పోలీసు అధికారిని నియ మించి పరిష్కరించదగిన చిన్న చిన్న సమస్యలను గుర్తించి గ్రామములోనే ప్రజల సహకారంతో పరిష్కరిస్తున్నామని తెలిపారు. వనపర్తి జి ల్లాలో గ్రామాలలో మున్సిపాలిటీలలో నేను సైతం, కమ్యూనిటీ ద్వారా ప్రజల, ప్రజాప్రతినిధు ల, వ్యాపారస్తుల, సహకారంతో 720 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు, జిల్లా పోలీస్ కార్యాలయం ఏఓ, సునందన, వనపర్తి సిఐ కృష్ణయ్య రిజర్వే ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ అధికారులు సిబ్బంది, పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఎఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.